

నాకు చదవడం ఇష్టం

# హిక్! కోపోటమస్




గీత ధర్మరాజన్


బొమ్మలు వేసినవారు అతను రాయ్



కథ ప్రచురించిన 300m థింక్ బుక్ నుంచి

ఒక రోజు మిట్టమధ్యాహ్నం,
గుల్మోహర్ అడవిలోని కలువల
సరస్సులో అకస్మాత్తుగా ఒక భారీ
వస్తువు దడేల్ మని పడింది.







కుందేలు ముయల్, కోతి
హనుమ, చిలుక పోపెట్
గట్టిగా అరిచాయి...



అందరూ భయపడటంలో మునిగిపోయి, అసలు ఆ పడినది ఏమిటో కూడా పట్టించుకోలేదు. వాళ్ళు సరస్సులో నుంచి జాగ్రత్తగా అడుగులు వేసుకుంటూ బయటకు వస్తున్న భారీ జీవిని చూడలేదు.








అని అడిగింది రాత్రి అనే గూడ్లగూబ, ఈ గోలకి నిద్ర చెడి.


ఒక్కసారిగా, హవాసీ ఏడుపు మొదలుపెట్టింది.

“నేను.. హిక్... ఇంటికి... వెళ్లిపోవాలి!” అది ఏడుస్తూనే పైకి ఒకటి రెండు అడుగులు వేసింది.




అసలు నువ్వు ఇక్కడికి ఎలా వచ్చావు?
ఈలా అనే గొంగళిపురుగు అడిగింది.


భారతదేశం
ఆఫ్రికా


నేను మా అమ్మతో ఉన్నాను. అకస్మాతుగా నాకు ఎక్కి... ళ్ళు వచ్చాయి! స్విష్ అని గాలిలోకి లేచాను! మా అమ్మ నన్ను ఆపలేకపోయింది, మా పిన్నులు, అత్తయ్యలు ఎవ్వరూ ఆపలేకపోయారు. చివరకు బలమైన మా నాన్న కూడా ఆపలేకపోయాడు. నేను ఇక్కడికి వచ్చి పడ్డాను. అటువంటి ఎక్కిళ్ళు మళ్లీ వస్తాయేమోనని భయంగా ఉంది! ఈసారి పైకి ఎగిరితే ఇంక కిందికి రానేమో!
హవాసీ తన చుట్టూ ఉన్న జంతువుల్ని చూసి ఇలా అంది.



"నీ ఎక్కిళ్ళు తగ్గిపోవడానికి మేము నీకు సాయం చేస్తాములే!" అంది ముయల్.

"నేను తిరిగి ఇంటికి వెళ్ళేలా కూడా సాయం చేయగలరా?" అని ఆశగా అడిగింది హవాసీ.

"తప్పకుండా, మేం ప్రయత్నిస్తాం", అంది హను. "మన మిగతా స్నేహితుల్ని కూడా పిలుద్దాం. ఎక్కిళ్ళు తగ్గడానికి మంచి సలహా ఏదైనా ఇస్తారు!" అంది.


ముయల్ పులులను, ఏనుగుల గుంపుని, గబ్బిలాలను, సాలీళ్ళను పిలవడానికి వెళ్లింది. మిగతా అందర్నీ కూడా.

వెంటనే వాళ్ళంతా బాగా ఆలోచించడం మొదలుపెట్టారు.

"నీళ్ళు!" అని అరిచింది నక్క.

"ఎక్కిళ్ళు వచ్చినప్పుడు మా నక్కలు నీళ్ళు తాగుతాయి. ఎక్కిళ్ళు తగ్గిపోతాయి!"


"థాంక్స్!" అని చెప్పింది హవాసీ, "నీళ్ళంటే నాకు చాలా ఇష్టం!" అంది.



వెంటనే అది తెల్ల కలువల సరస్సులో దిగి మాయమైపోయింది.


చాలా సేపటి వరకు హవాసీ బయటకు రాకపోవడంతో, “హేయ్! కొంపతీసి మునిగిపోయిందా ఏమిటి?” అని ఈ అనే ఏనుగు అడిగింది.

''అది ఈదుతున్నట్టు కూడా కనిపించడంలేదు,” అంది కంగారుపడుతూ కాకా అనే కాకి. ఆ తర్వాత, హవాసీ నవ్వుతూ బయటకు వచ్చింది.




''తిరిగి ఇంటికి వెళ్లినట్టుగా ఉంది!'' అని సంతోషంగా అరిచింది హవాసీ. "నేను ఇదంతా మర్చిపోయి నీళ్ళలో నడుస్తూ ఉండిపోయాను! క్షమించండి."
''నడకా? నీటి అడుగునా?'' అని ఆశ్చర్యపోతూ అడిగింది ఏనుగు ఈ.
''నాకు సరస్సు అడుగున నడవడం చాలా ఇష్టం'', అని చెప్పింది హవాసీ. "నేను బాగా ఈతకొట్టగలను కూడా! నేను నేల మీద పరుగులో కూడా మిమ్మల్ని ఓడించగలను...."

అప్పుడు అకస్మాతుగా...





జంతువులన్నీ కూడా హవాసీ ఎక్కిళ్ళు తగ్గించేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నాయి..



... పంచదార ఇచ్చాయి...

... కాసేపు ఊపిరిబిగపట్టమన్నాయి...





.... దానిని భయపెట్టాయి!


కానీ హవాసీ చాలా పెద్దది. దానిని భయపెట్టటం మాటలా?

అప్పుడు...






''అయ్యో!'' హను గొణుగుతుండగా, తేజస్ అనే పులి ఇలా అంది. "మనం దాని గురిం'చి ఆలోచించనేలేదు!"

''మనం నిజంగా ఏం చేయాలంటే, దానికి మళ్లీ పెద్దగా వెక్కిళ్లు వచ్చేలా చేయాలి, అప్పుడు అక్కడ నుండి ఇక్కడకి ఎలా వచ్చిందో, అలాగే ఇక్కడ నుండి అక్కడకి వెళ్ళచ్చు!" అంది పొపెట్ అనే చిలుక.




''మనం దానికి కితకితలు పెడదాం!'' అని చెప్పాయి చీమలు.
''మనం దానికి పిచ్చి జోకులు చెబుతాం, దాంతో అది ఇంటికి వెళ్లిపోతుంది!" అని కోతి చెప్పింది. "వెళ్లొస్తా!" అని అరిచింది హవాసీ, దాని చిన్న కళ్ళు మెరుస్తున్నాయి.
''నేను వచ్చేస్తున్నా అమ్మా!'' అని అరిచింది.





చీమలు హవాసీకి కితకితలు పెట్టాయి.
అందరూ కూడా తమకు తెలిసిన జోకులు, పొడుపు కథలు చెప్పారు.

ఏడు అడుగుల గొరిల్లా ఎక్కడ పడుకుంటుంది?

తనకు ఎక్కడ నచ్చితే అక్కడ!

కొంగ ఒంటి కాలు మీదే ఎందుకు నిలబడుతుంది?

ఎందుకంటే, రెండో కాలు కూడా పైకి లేపితే కింద పడిపోతుంది కనుక!

నీటి ఏనుగంత పెద్దగా ఉన్నా, అస్సలు బరువు ఉండనిది ఏది?


నీటి ఏనుగు నీడ!

కప్పలు డబ్బు ఎక్కడ దాచుకుంటాయి?

రివర్ బ్యాంక్స్ లో!

కోతులు, ఏనుగులు, గొంగళిపురుగులు, పక్షులు అందరూ కూడా పడిపడి నవ్వుకున్నారు!


వాటి మధ్యలో ఉన్న హవాసీ, గట్టిగా అరుస్తూ నవ్వుతోంది. అది అంతకు ముందెప్పుడూ అన్ని జోకులు వినలేదు!



సరిగ్గా ఏనుగు చెప్పిన జోక్ తో, హవాసీకి పెద్ద ఎక్కిళ్ళు వచ్చాయి! నీటి ఏనుగంత భారీ ఎక్కిళ్ళు వచ్చేశాయి.



# హిక్!



అది సరిగ్గా, మర్రి చెట్టు పైనుంచి ఎగురుకుంటూ వెళ్ళిపోయింది, వచ్చిన దారిలోనే. ఆకాశంలో సంతోషంగా ఎగురుతూ "బై! థాంక్స్!" అని చెప్పింది హవాసీ.

"బై, బై! జాగ్రత్తగా కిందికి దిగు!" అంటూ అన్ని జంతువులు అరిచాయి.

తిరిగి ఇంటికి వచ్చేసింది!



అన్నట్టు నేను మీకు చెప్పడం మర్చిపోయాను. నిన్ననే ఆఫ్రికాలోని మజిమా స్ప్రింగ్స్ నుంచి "థాంక్యూ!" అంటూ ఒక పెద్ద అరుపు గుల్మోహర్ అడవిలోని జంతువులకు వినిపించింది. అవును, మీ ఊహ నిజమే! అది హిక్కోపోటమస్ హవాసీ అరుపే!

# ఎవరో తెలుసా?

దాని పేరుకి అర్థం 'నదిలో గుర్రం' అని. చూడటానికి పందిలా ఉంటుది. చాలా పెద్ద పంది. బాగా లావుగా, బరువుగా (మీ లాంటివాళ్ళు 200 మంది కలిస్తే ఎంత బరువో అంత!) ఉంటుంది. కానీ అది మీ కంటే వేగంగా పరిగెడుతుంది, చాలా బాగా ఈదుతుంది. దాని పేరు ఉహించండి? అది

## హిప్పోపోటమస్

అవును!


నీటి ఏనుగు వెనుకవైపు, పక్కల ఉండే చర్మం, మన నాలుగు వేళ్ళంత దళసరిగా ఉంటుంది, కాబట్టి అది పెద్ద సింహానికి తప్ప, ఏ ఇతర జీవికి భయపడదు.


నీటి ఏనుగు నోరు చాలా పెద్దది. మీరు దాని నోట్లోకి నడుచుకుంటూ వెళ్లిపోవచ్చు -కానీ ఎప్పుడూ అలా చేయకండి! నీటి ఏనుగులు సాధారణంగా చాలా ప్రశాంతంగా, స్నేహభావంతో ఉండే జంతువులు, వాటిని ఏకాంతంగా వదిలేయాలి. కానీ కోపం వస్తే నీటి ఏనుగు ఒక పడవను తన దవడలలో నుజ్జు నుజ్జు చేసేయగలదు!



నీటి ఏనుగులు రోజంతా కూడా ఆఫ్రికన్ నదుల్లో సేదతీరడానికి ఇష్టపడతాయి. కొన్నిసార్లు నీటి అడుగున నడుస్తాయి. నీటిలో పెరిగే మొక్కలు, కలుపును నోటిలో పట్టినంత మేర పోగు చేస్తాయి (నీటి ఏనుగులు శాకాహారులు). వాటి చర్మం మీద ప్రత్యేకమైన మొప్పలు ఉంటాయి. అవి ముక్కు ద్వారా ఊపిరితిత్తుల్లోకి నీరు వెళ్ళకుండా అడ్డుకుంటాయి.

నీటి ఏనుగు పిల్లలు, నీటి అడుగున పుడతాయి, నడవటానికంటే ముందే అవి ఈతకొడతాయి! ఒక కాన్పుకి ఒక పిల్లే పుడుతుంది. అది నడక నేర్చుకున్న వెంటనే తనంతటతానుగా సాహసాలు చేయడం మొదలుపెడుతుంది. తల్లి నీటి ఏనుగు, పిల్లల్ని వెనుక నుంచి మృదువుగా తడుతుంది. పిల్ల నీటి ఏనుగులు, తల్లిని చూస్తూ, ప్రమాదాలకు దూరంగా ఉండటం, ఆహారం సంపాదించడం, సరదాగా ఉండటం నేర్చుకుంటాయి!





గీత ధర్మరాజన్ కి చిన్నపిల్లల కోసం కథలు రాయడం అంటే చాలా ఇష్టం. చిన్న పిల్లల మ్యాగ్జైన్ టార్గెట్ ఎడిటర్లలో ఆమె ఒకరు. పెన్సిల్వేనియా గెజిట్, మ్యాగ్జైన్ ఆఫ్ ది యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా లకు కూడా ఆమె ఎడిటరే. సాహిత్యం, విద్య రంగాల్లో ఆమె చేసిన కృషికి 2012లో ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ అవార్డు దక్కింది.

అతను రాయ్ 100కిపైగా బాలల పుస్తకాలను బొమ్మలు వేశారు. రాయ్ తన సృజనాత్మక శక్తినంతా బాలల సాహిత్యానికి అంకితం చేశారు. రాయ్ ఆకట్టుకునే రంగులతో, చిన్న చిన్న అంశాల్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతారు. పాఠకుల మనసుల్ని కట్టిపడేస్తారు. రాయ్ ఒకప్పుడు ఇండియా టుడే కి పొలిటికల్ కార్టునిస్టుగా పనిచేశారు. రాయ్ చిల్డ్రన్ చాయిస్ అవార్డు, చిత్రలేఖనానికి సంబంధించి ఐబిబివై గౌరవ సర్టిఫికెట్ అందుకున్నారు. ఆయన స్టుడియో గురుగావ్ లో ఉంది.

KATHA

కథ అనేది లాభాపేక్ష లేని అంతర్జాతీయ సంస్థ (www.katha.org). ఓనమాలు నుంచి పుస్తకపఠనం వరకు అన్నీ నేర్పించడానికి 1988 నుంచి నిరంతరాయంగా పనిచేస్తోంది. మా 30 ఏళ్ల అనుభవంలో పేదరికంలో ఉన్న పిల్లలకు విద్యను అందించాం, వారి కోసం పుస్తకాల్ని ప్రచురించాం.

"భారత కీర్తి కిరీటంలో ఒక విద్యారత్నం." – **నయోయూకీ షినోహరా, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్, ఐఎంఎఫ్**

"ప్రపంచవ్యాప్తంగా కష్టాలతో కొట్టుమిట్టాడుతున్న పట్టణాల్లో సృజనాత్మక ప్రాజెక్టులు చేపట్టాలనుకునే వాళ్లకు కథ ఒక ప్రామాణికమైన ఉదాహరణ." **-చార్లెస్ లాండ్రీ, ది ఆర్ట్ ఆఫ్ సిటీ మేకింగ్**

"పిల్లల విషయంలో నిజంగానే మంచి దృక్పథంతో కథ పనిచేస్తోంది. అందుకే అది... పిల్లల కోసం అందమైన బొమ్మల పుస్తకాలు తయారు చేస్తోంది." **– టైమ్ ఔట్**

పిల్లలే సమాజంలో మార్పు తీసుకొస్తారు, అది స్థిరమైంది, నిజమైంది, పిల్లలు తమ పుస్తకాల్లో ఉన్నది ఉన్నట్టు చేస్తారు అన్న ఆలోచనే కథ పనిచేసే తీరును నడిపిస్తోంది" **– పేపర్ టైగర్స్**

ఈ ఎడిషన్ మొదటగా 2021లో ప్రచురించబడింది.
కాపీరైట్ కథ © 2021
అనువాదం కాపీరైట్ © కథ
ఫోటోల కాపీరైట్ © వికీ మీడియా కామన్స్
"ఎ3, సర్వోదయ ఎన్ క్లేవ్, శ్రీ అరబిందో మార్గ్,
న్యూ ఢిల్లీ 110017"
ఫోన్: 91-11 4141 6600 . 4141 6610
ఈమెయిల్: editors@katha.org, వెబ్ సైట్: www.katha.org
ISBN 978-93-82454-65-6

**మా లక్ష్యం:** ప్రతి చిన్నారి బాగా చదువుకోవాలి, అది సరదాగా సాగాలి!

లాభాపేక్ష లేని సంస్థగా 1988లో కథ ప్రారంభమైంది. ఇది ఓనమాలు నుంచి పుస్తకపఠనం వరకు అన్ని నేర్పించడానికి నిరంతరాయంగా పనిచేస్తోంది. పుస్తకాలు చదివేటప్పుడు చిన్నారులు, పెద్దవాళ్ళు పొందే ఆనందాన్ని మరింత పెంచేందుకే అంకితమైంది.
పేదరికంలో ఉన్న 1,00,000పైగా చిన్నారులతో కలసి పనిచేస్తోంది. నాణ్యమైన పుస్తకాలను అందిస్తూ, మధ్యమధ్యలో సూచనలు చేస్తూ వాళ్ళు చదవే స్థాయి మంచి ప్రమాణాలు అందుకునేలా చేస్తున్నారు.

సర్వ హక్కులు మావే. ప్రచురణకర్తల రాతపూర్వక అనుమతి లేకుండా ఈ పుస్తకంలో ఏ భాగాన్ని తిరిగి ప్రచురించకూడదు లేదా ఏ రూపంలోనైనా ఉపయోగించకూడదు.
ఈ పుస్తకాల అమ్మకం ద్వారా వచ్చే మొత్తంలో 10 శాతం పేద పిల్లల చదువు కోసం కేటాయించి, వాళ్ళ జీవితాలను తీర్చిదిద్దే కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతున్నాం.





'ఐ లవ్ రీడింగ్' లైబ్రెరీ ఒక అరుదైన పుస్తకాల సమూహం. కొత్తవాళ్ళు కూడా సరళంగా చదువుకునేలా ఉంటాయి. పిల్లలు అర్థం చేసుకునే స్థాయికి తగినట్టుగా నాణ్యమైన కథలు, పద్యాలు, ఆకర్షణీయమైన డిజైన్లతో వీటిని రూపొందిస్తున్నారు . ఇది భారతదేశపు మరియు ప్రపంచవ్యాప్తంగాను ఉన్న అత్యుత్తమ సాహిత్యం, చిత్రకళానైపుణ్యాల సంగమం. గీత ధర్మరాజన్ రూపొందించిన కథల ద్వారా బోధించే పద్ధతి ఈ పుస్తకాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. ఇది అరుదైన బోధనా పద్ధతి, ఇందులో అప్పుడే చదవడం ప్రారంభించిన చిన్నారులు దానిని అస్వాదించటం పాటు, వాళ్ళను పెద్ద ఆలోచనలతో కూడిన ఆసక్తికరమైన ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. TA-DAA!
('థింక్, ఆస్క్, డిస్కస్, యాక్ట్, ఎచీవ్' - ఆలోచించు, అడుగు, చర్చించు, ఆచరించు, సాధించు)
కథాస్ హోలిస్టిక్ ఎర్లీ లెర్నింగ్ (KHEL!) ల్యాబ్ లో ప్రభుత్వ, లాభాపేక్ష లేని మరియు ప్రైవేట్ స్కూల్ టీచర్ల కోసం వర్క్ షాప్ లు నిర్వహిస్తున్నారు. ఇవి ఎఫ్ టూ ఎఫ్(ఫేస్ టూ ఫేస్) వర్క్ షాప్ లు. ఆన్ లైన్ లో నిర్వహింపబడే ఈ సెషన్లు పూర్తి చేసిన టీచర్లు, స్కూల్ అడ్మినిస్ట్రేటర్లు, వాలంటీర్లకు "రీడింగ్ టీచర్స్ సర్టిఫికెట్" ఇస్తారు.
మరిన్ని వివరాల కోసం సంప్రదించండి: 300m@katha.org

## ఇవన్నీ ఐఎల్ఆర్ పుస్తకాలు గ్రీన్ సిరీస్ లో

సరదాగా, అర్థవంతంగా చదవండి





























**FOR OUR BOOKS**

**www.books.katha.org**

"[కథ]... భారతదేశ ప్రచురణ రంగ చరిత్రలో ప్రత్యేకమైన అరుదైన మలుపు."

**-ది ఐకానిక్ ది ఎకనమిక్ టైమ్స్**


బాలల కోసం
కథ పుస్తకం
ISBN 978-93-88284-81-3
www.katha.org
₹ xxx